కేటీఆర్‌కు ఘన స్వాగతం..

పరిగి, ఫిబ్రవరి 10: కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో జరిగే రైతు మహాధర్నాకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పరిగిలో ఘన స్వాగతం లభించింది. పరిగిలోని తమ నివాసం వద్ద పార్టీ నాయకులతో కలిసి కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే నివాసంలో భోజనం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, మహమూద్‌అలీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు పాల్గొన్నారు.

రైతు నిరసన దీక్షకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు

తాండూరు, ఫిబ్రవరి 10: ఇచ్చిన హామీలు, పథకాలు అమలు చేసి తీరుతామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ దమననీతిని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కోస్గిలో సోమవారం చేపట్టిన రైతు నిరసన దీక్షకు తాండూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆదేశాలతో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ సీనియర్ నాయకుడు విఠల్‌రెడ్డి బీఆర్ఎస్ జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలు ప్రజలకు తెలిసి పొయాయని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాగాల్సిన సమయం అసన్నమైందన్నారు. రెతులకు రుణమాఫీ ఇంకా జరగలేదన్నారు. రాష్ట్రంలో దుర్యోధనుడి పాలన కొనసాగుతుందని విమర్శించారు. కుటుంబ పాలన చేస్తున్న రేవంత్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పానలో తాండూరులో జరిగిన అభివృద్ధితో పాటు రాష్ట్ర వాప్తంగా రైతులు పొందిన లబ్దిని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

పరిగి మండలంలో 31202 మంది ఓటర్లు

ఓటర్ల జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేస్తున్న ఎంపీడీవో కరీం

పరిగి, ఫిబ్రవరి 10 : పరిగి మండలంలోని 11 ఎంపీటీసీల పరిధిలో మొత్తం 31,202 మంది ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు సోమవారం పరిగి ఎంపీడీవో ఎం.ఎ.కరీం ఓటర్ల జాబితాను విడుదల చేశారు. మండలంలో మొత్తం 31,202 మంది ఓటర్లుండగా పురుషులు 15,534 మంది, మహిళలు 15,667 మంది ఉన్నారు. మండలంలోని బర్కత్‌పల్లి ఎంపీటీసీ పరిధిలో 2876 మంది ఓటర్లు, మాదారం ఎంపీటీసీ పరిధిలో 3760 మంది, మిట్టకోడూర్ ఎంపీటీసీ పరిధిలో 2699 మంది, చిట్యాల్ ఎంపీటీసీ పరిధిలో 3226 మంది, గడిసింగాపూర్ ఎంపీటీసీ పరిధిలో 3819 మంది, కాళ్లాపూర్ ఎంపీటీసీ పరిధిలో 2668 మంది, రూప్‌ఖాన్‌పేట్ ఎంపీటీసీ పరిధిలో 2508 మంది, రాపోల్ ఎంపీటీసీ పరిధిలో 2546 మంది, సయ్యద్‌పల్లి ఎంపీటీసీ పరిధిలో 2400 మంది, నారాయణపూర్ ఎంపీటీసీ పరిధిలో 2379 మంది, రంగంపల్లి ఎంపీటీసీ పరిధిలో 2321 మంది ఓటర్లు ఉన్నారు.

బంట్వారం: బంట్వారం మండల పరిషత్ పరిధిలోని ఎంపీటీసీ స్థానలకు సంబందించిన ఓటరు జాబితాను ఎంపీడీవో రాములు ప్రకటించారు. మండలంలో మొత్తం 6 ఎంపీటీసీల స్థానాలు ఉండగా, 17,690 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు

బాధ్యతల స్వీకరణ

కులకచర్ల, ఫిబ్రవరి 10 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఈవోగా బాలనర్సయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని ఆల్వాల్ దేవాలయంలో పనిచేస్తున్న బాలనర్సయ్య పాంబండ దేవాలయ కమిటి చైర్మన్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. కాగా పాంబండ దేవాలయ ఈవోగా పని చేస్తున్న సుధాకర్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కులకచర్ల, ఫిబ్రవరి 10 : మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామ పంచాయతీ రోకటి గుట్ట తండాలో సోమవారం ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమం లో కులకచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ 2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, నాయకులు బాల్ రెడ్డి, సతీశ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి అయూబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్, ఫిబ్రవరి 10 : ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశంహాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 176 ఫిర్యాదులు అందాయన్నారు. వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. ఆన్‌లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏవో పర్వీనా, సూపరింటెండెంట్లు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం/కోట్‌పల్లి : కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో డ్యానియల్ తెలిపారు. ఎన్నారం గ్రామంలో ఎల్లమ్మ దేవాలయం రోడ్డు విషయంలో స్థానికులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీనిని వెంటనే పరిష్కరించేందుకుగా తహసీల్దార్‌కు నివేదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఏఈ వేణుమాదవ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే బంట్వారం ప్రజా వాణికి రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో రాములు తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి ల్గొన్నారు.

నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

పరిగి, ఫిబ్రవరి 10: 33 కేవీ విద్యుత్ కొత్త లైన్ ఏర్పాటు పనుల వల్ల 11వ తేదీ మంగళవారం పరిగి పట్టణంతోపాటు రంగంపల్లి, షోండేపూర్, రూప్‌ఖాన్‌పేట్, గడిసింగాపూర్, హీర్యానాయక్‌తండా, భోజ్యనాయక్‌తండా, మల్కాయ్‌పేట్‌తండా, చిగురాల్‌పల్లి, మిట్టకోడూర్, లక్నాపూర్, ఇబ్రహీంపూర్, ఇబ్రహీంపూర్‌తాండ, గోవిందాపూర్ తండా, 24 గంటల ఫీడర్ అన్నపూర్ణ రైస్‌మిల్, లక్ష్మీనర్సింహా కాటన్‌మిల్, బాయిలర్ మిల్, డాంబర్ మిల్‌లకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ హరిక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

బషీరాబాద్ డీటీగా రుక్సానా

బషీరాబాద్, ఫిబ్రవరి 10: బషీరాబాద్ ఉప తహసీల్దార్‌గా రుక్సానా బేగం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించే రాకేష్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేషీలో విధులు నిర్వహిస్తుండడంతో ఉపతహసీల్దార్ పోస్టు ఖాళీ అయింది. నల్గొండ జిల్లా నుంచి బోంరాస్‌పేట్ మండలానికి ఉప తహసీల్దార్‌గా బదిలీపై వచ్చిన రుక్సానా డిప్యూటేషన్‌పై మండలానికి వచ్చారు. తహ సీల్దార్ వెంకటేశ్‌కు రిపోర్టు చేసి విధుల్లో చేరారు.

నేడు స్పీకర్ పర్యటన

బంట్వారం/కోట్‌పల్లి, ఫిబ్రవరి 10 : కోట్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పర్యటించనున్నట్లు ఎంపీడీవో డ్యానియల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని జిన్నారం, కంకణాళపల్లి, మల్‌షట్టిపల్లి తండా, రాంపూర్, కొత్తపల్లి, ఎన్నారం, ఎన్కేపల్లి, కరీంపూర్, బార్వాద్, మద్గుల్‌తాండా, బార్వాద్ తండా తదితర గ్రామాల్లో పర్యటించి, సీసీ రోడ్లు, పాఠశాల భవానాలన ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు.

చిలుకూరు కేసులో మరో ఐదుగురు అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి చేసిన కేసులో మరో ఐదుమంది నిందితులను అరెస్టు చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే....తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కొవ్వూరి వీర రాఘవ రెడ్డి(45) 2022లో ఫేస్‌బుక్, యూట్యూబ్ తదితర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా 'రామ రాజ్యం'ను ప్రారంభించాడు. ఈ క్రమంలో భగవద్గీ శ్లోకాలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో పాటు హిందూ ధర్మాన్ని రక్షించేందుకు రామరాజ్యం సైన్యంలో చేరాలని ప్రజలను ప్రోత్సహిస్తున్నాడు. అంతే కాకుండా ఈ సైన్యంలో చేరిన ప్రతి నెలా రూ.20వేల వేతనం చెల్లిస్తామని ప్రకటించి, గత సంవత్సరం సెప్టెంబర్ నుంచి డిసెంబరు మధ్య కాలంలో నియామకాలు చేపట్టాడు. దీంతో 25మంది ఈ సైన్యంలో చేరేందుకు ముందుకు వచ్చారు. కొత్తగా నియామకమైన వారంతా కలిసి గత నెల 24న తణుకులో రామరాజ్యం వ్యవస్థాపకుడైన వీర రాఘవ రెడ్డిని కలిశారు. నాలుగు రోజుల తరువాత అందరూ కలిసి కోటప్పకొండకు పయనమయ్యారు. అక్కడికి వెళ్లిన తరువాత ఒక్కొక్కరు 2వేల చొప్పున వెచ్చించి నలుపు రంగుతో కూడిన యూనిఫామ్‌లను కుట్టించుకున్నారు. ఆ తరువాత ఈనెల 6న యాప్రాల్‌లోని ఒక నివాసంలో అందరూ యూనిఫామ్ ధరించి, రామరాజ్యం సంస్థ బ్యాక్‌గ్రౌండ్‌తో ఫొటోలు, వీడియోలు తీసు కున్నారు. ఈనెల 7న అందరూ కలిసి మూడు వాహనాల్లో చిలుకూరు బాలాజి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ వద్దకు వెళ్లి, తమ సంస్థకు ఆర్థికంగా అండగా ఉండాలని, రామ రాజ్యం సైన్యంలో జనాలను చేర్పించాలని బెదిరించారు. అందుకు రంగరాజన్ అంగీకరించక పోవడంతో తీవ్ర పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. దీంతో ఈనెల 8న బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ప్రధాన నిందితుడైన వీర రాఘవరెడ్డిని అదేరోజు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. కాగా తాజాగా సోమవారం మరో ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అర్రెస్టైన వారిలో నిజామాబాద్, ఖమ్మం ప్రాంతాలకు చెందిన ఇద్దరు మహిళలు ఉన్నట్లు డీసీపీ వెల్లడించారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట



ఇండ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుడుతున్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

తాండూరు, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం తాండూరులో ముజీప్‌ఖాన్ ఆధ్వర్యంలో 52 మంది ఇమాం, మ్యూజిన్స్‌లకు ఇండ్ల పట్టాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఈద్గా, మజీద్‌ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్ వద్దు...పాత పెన్షన్ విధానమే ముద్దు

యూపీఎస్‌పై యుద్ధ భేరి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

తాండూరు, ఫిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీంను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం తాండూరులో యూపీఎస్‌పై యుద్ధ భేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, యూటీఎఫ్ అధ్యక్షుడు నారాయణ గౌడ్, జీటీఏ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 24న కేంద్ర మంత్రి మండలి ఆమోదించిన నిర్ణయం మేరకు 2025 ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా ఖండించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను పీడిస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూపీఎస్ విధానం వద్దు...పాత పెన్షన్ విధానమే ముద్దు అనే నినాదంతో మార్చి 2న హైదరాబాద్ ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టనున్ను తెలిపారు. అందుకు ఉద్యోగ, ఉపాధ్యాయులందరు బాధ్యత తో విధిగా కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయూబ్ పాష, మురహరి, సంతోశ్‌కుమార్, అనిల్ కుమార్, మనోహర్, సిద్దు, మల్లేశ్, రమేశ్ గౌడ్, శ్రీనివాస్, శ్రీధర్, ప్రభు, ఉస్మాన్, సుదీర్, శ్రీశైలం, రామకృష్ణ, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

తాండూరు రూరల్, ఫిబ్రవరి 10: తాండూరు మండలం, బిజ్వార్ గ్రామంలోని శివాలయంలో సోమవారం వైభవంగా శివపార్వతుల కల్యాణం జరిగింది. మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు. శివపార్వతుల కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు తాండూరు, యాలాల మండలాల్లోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి, మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

రౌడీషీటర్లు గొడవలకు దిగితే కఠిన చర్యలే..

రౌడీషీటర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

పూడూరు, ఫిబ్రవరి 10: గతంలో రౌడీషీటర్లుగా ఉన్న వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని, ఎలాంటి గొడవలకు దిగినా కఠిన చర్యలు తప్పవని చన్గోముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్సీ కె.నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పూడూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ఏడుగురు వ్యక్తులు రౌడి షీటర్లుగా కేసులో ఉన్నవారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు వెళ్లకుండ ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గొడవలకు దిగిన వ్యక్తులపై గతంలో ఉన్న కేసుతో పాటు మరో కేసులు నమోదు అవుతాయని వివరించారు. సత్ప్రవర్తన కల్గిన వ్యక్తులను గుర్తించి కోర్టులో ఉన్న కేసులను న్యాయమూర్తులు శిక్షణ తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గొడవలకు వెళ్లకుండా ఏదో పని చేస్తు కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఎస్సై వారికి సూచించారు. పోలీస్ స్టేషన్‌లో రౌడి షీటర్లుగా ఉన్న వ్యక్తులపై ప్రతి నిత్యం పోలీసుల నిఘా ఉంటుందని పేర్కొన్నారు.

దేవుడి భూములు కాపాడాలని వినతి..



మర్పల్లి, ఫిబ్రవరి 10: దేవుడి భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని తహసీల్దార్ మునిరోద్దీన్‌కు సోమవారం రావులపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమీపంలోని శ్రీపితాంబరేశ్వర స్వామి ఆలయానికి సంబందించిన సర్వే నంబర్ 162, 163/1 లో గల భూమి కబ్జాకు గురౌవుతున్నదన్నారు. గతేడాది ఫిబ్రవరి 8న సర్వే చేయడానికి దరఖాస్తు చేయగా అప్పటి నుంచి సర్వే చేయలేదని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో కృష్ణ, అంజయ్య గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేశ్ స్వామి, శివకుమార్, రాంచందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభం

పెద్దేముల్, ఫిబ్రవరి 10 : పెద్దేముల్ మండల కేంద్రంలో గల ఆరోగ్య కేంద్రంలో విరించి ఆస్పత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో సుమిత్ర రాథోడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి అంబులెన్స్‌ను తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ధారాసింగ్, నారాయణరెడ్డి, శోభరాణి, జితేందర్‌రెడ్డి, డీవై నర్సింహులు, పెద్ద నర్సింహులు శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, విద్యాసాగర్, గోపాలకృష్ణ, మల్లేశం, రియాజ్, డాక్టర్ బుచ్చిబాబు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్ నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

మెథడిస్ట్ చర్చి ప్రారంభం

మర్పల్లి, ఫిబ్రవరి 10: మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మెథడిస్ట్ చర్చిని సోమవారం ప్రారంభించారు. స్పీకర్ ప్రసాద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాజీ జడ్పీటీసీ మధుకర్, మాజీ ఎంపీపీ లలితా రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన

కులకచర్ల, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఓంకారేశ్వర స్వామి విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమం, ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు సోమవారం ముగిశాయి. దేవాలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించిన అనంతరం సోమవారం ఉదయం పూజారులు, పురోహితుల ఆధ్వర్యంలో ఓంకారేశ్వర స్వామి ప్రతిష్ఠాపన, ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓంకారేశ్వర స్వామిని దర్శించుకున్నారు. విగ్రహప్రతిష్ఠాప కార్యక్రమానికి ఆధ్మాత్మిక గురువు దూదిని చెన్నబసవ గురువు హాజరై ప్రవచనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మేస్త్రీ దుర్మరణం

బాలానగర్, ఫిబ్రవరి 10 : బాలానగర్ పారిశ్రామికవాడ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)లో ఓ సెంట్రింగ్ మేస్త్రీ ప్రమాదవశాత్తు మూడో అంతస్తు నుంచి మొదటి అంతస్తులో పడి దుర్మరణం చెందాడు. మధ్యప్రదేశ్ రాష్ట్రం, మెహందీ వాడ, సంజయ్ చౌక్కు చెందిన నుపేంద్ర నిపానే (45) గత కొంతకాలంగా నిర్మాణంలో ఉన్న ఫార్మా యూనివర్సిటీ పనులలో సెంట్రింగ్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు మూడో అంతస్తు నుంచి మొదటి అంతస్తులో పడిపోయాడు. ఈ ఘటనలో అతడి తలకు తీవ్ర గాయాలై ఆకడికక్కడే మృతి చెందాడు. బాలనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

General Public, Banks and other Financial Institutions are hereby notified that our client is intending to purchase the land admeasuring Ac.0-37 gts. situated in Sy. No. 150/RUU/1 and 150/RUU/2 of Donthanapally Village, Maharajpet Gram Panchayat, Shankarpally Mandal, Ranga Reddy District from its true and lawful owner and possessor, Sri Erva Ramdas, S/o. Vitalaiah, R/o. H. No. 8-3-228/70, Opp. : Gurudwara, Rahmat Nagar, Yousufguda, Hyderabad – 500 045for valid sale consideration.

Therefore, whoever possess any objection against the proposed sale transaction may write to the following address or e-mail stating the nature of objection within a period of 7 days from the date of publication of this notice failing which please note that the proposed sale transaction will be completed and thereafter no objection of whatsoever nature shall bind on our client's right, title and interest on the said land.

P.Pratap
Advocate
8-2-120/86/9, 3rd floor, GK Times Square, Opp.: Park Hyatt Hotel Road No. 2, Banjara Hills, Hyderabad – 500 034.
Mail: pratapgoudp@gmail.com

ప్రకటన

సమాచార నిమిత్తం ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గ్రాంథిక్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్, Sy. నెం. 479/A1/1, 477/1, 479/A1/2, 477/2, 469, 470/A2, 468/1, 468/AA/E/1, 468/A2/4, 470/A9 ఎలికట్ట (V), ఫరూఖ్‌నగర్ (M), రంగారెడ్డి జిల్లా, తెలంగాణ నందు అను కంపెనీ వారు డేటా సెంటర్ బిల్డింగ్ నిర్మాణ ప్రాజెక్ట్ కొరకు పర్యావరణ అనుమతులను, రాష్ట్ర పర్యావరణ పరిశీలను ప్రాధికరణ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వారి ద్వారా జారీ చేయబడినది గా తెలియపరచడం అయినది. ఆర్డర్ నెం. SIA/TG/INFRA2/436244/ 2023 తేది. 25-01-2025.

సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీని పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి వెబ్ సైట్ < https://parivesh.nic.in ద్వారా గాని, తెలంగాణ కాలుష్య నివారణ సంస్థ వారి వద్ద నుండి గాని పొందవచ్చును.

సం/-
గ్రాంథిక్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ముంబై